క్లుప్తంగా

నాణ్యతలో మేటి భారతి సిమెంట్


తాపీ మేస్త్రీలకు ఉచిత బీమా చెక్కులను అందజేస్తున్న టెక్నికల్ ఇంజినీర్

ఉరవకొండ: అత్యుత్తమ కట్టడాలకు పటిష్టమైనది భారతి సిమెంట్ అని ఆ కంపెనీ టెక్నికల్ ఇంజినీర్ మోతీలాల్ నాయక్ అన్నారు. మంగళవారం అనంతపురం బైపాస్ వద్ద ఉన్న స్థానిక మదీనా ట్రేడర్స్ ఆధ్వర్యంలో తాపీ మేస్త్రీలకు భారతి సిమెంట్ ఆధ్వర్యంలో ఉచిత బీమా చెక్కులు అందజేయడంతో పాటు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా టెక్నికల్ ఇంజినీర్ మాట్లాడుతూ దేశంలోనే అత్యుత్తమ టెక్నాలజీతో తయారు అవుతున్న భారతి సిమెంట్ స్లాబ్‌కు పటిష్టమైందన్నారు. అనంతరం 25 మంది తాపీ మేస్త్రీలకు రూ.లక్ష విలువ చేసే ఇన్సూరెన్స్ చెక్కులను అందించారు. కార్యక్రమంలో భారతి సిమెంట్ సేల్స్ మేనేజర్ సుబ్బరాయుడు, డీలర్ వలి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం తనిఖీ

బ్రహ్మసముద్రం: మండలంలోని పిల్లలపల్లి సచివాలయాన్ని ఈఓపీఆర్‌డీ వెంకట్‌నాయుడు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సచివాలయంలో రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, డిజిటల్ అసిస్టెంట్ ఎర్రిస్వామి , వెల్ఫేర్ అసిస్టెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే లక్ష్యం


ఉరవకొండ: రికార్డులను తనిఖీ చేస్తున్న చైర్‌పర్సన్ లిఖిత

ఉరవకొండ/వజ్రకరూరు: రైతు సంక్షేమమే లక్ష్యమని ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత అన్నారు. ఉరవకొండ మండలంలోని ఆమిద్యాల పీఏసీఎస్ కార్యాలయాన్ని మంగళవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా బ్యాంకు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ప్రాధాన్యత ఇస్తూ పథకాలు అమలు చేస్తోందన్నారు. పథకాలన్నీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా రైతులకు అందేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం రైతుల రుణాల రికవరీ తదితర అంశాల పై చర్చించారు. కార్యక్రమంలో బ్యాంకు ఇన్‌చార్జ్ మేనేజర్ శ్యామలగౌరి, సూపర్‌వైజర్ గురుప్రసాద్, సీఈఓ, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆమె వజ్రకరూరు మండల కేంద్రంలోని ఏడీసీసీ బ్యాంకును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకులోని రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ రాచన్నగౌడ్, సర్పంచు మోనాలిసా, బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ గురురాఘవేంద్ర, క్యాషియర్ పద్మజ, సీఈఓ సురేష్, క్లర్క్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ వేరుశనగ పంపిణీ


వేరుశనగ పంపిణీ చేస్తున్న ఎంపీపీ తదితరులు

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ఎంపీపీ కరణం పుష్పావతి రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ చేశారు. విత్తనం కోసం ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో సర్పంచు సుశీల, ఎంపీటీసీ ఓబుళేసు, మాజీ సర్పంచు కరణం భీంరెడ్డి, వీఏఏ విజయ్‌కుమార్, ఎంపీఈఓ భూపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవమ్మదేవి బోనాల ఉత్సవం


బోనాలను తీసుకెళుతున్న భక్తులు

కణేకల్లు: మండల కేంద్రంలో ఊరిదేవర (జాతర)ను పురస్కరించుకొని రెండోరోజు మంగళవారం బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో దేవమ్మ, కొల్లాపురమ్మ దేవతలను అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, మంగళారతి, ఆకుపూజ, పంచామృతాభిషేకం చేపట్టారు. భక్తులు మేళతాళాలతో ఇళ్ల నుంచి బోనాలను నెత్తిపై పెట్టుకొని ఊరేగింపుగా ఆలయానికొచ్చి అమ్మవారికి సమర్పించి మొక్కుబడులను తీర్చుకొన్నారు. భారీగా వచ్చిన జనంతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మండల జేసీఏ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు లోకేష్‌రెడ్డి పాల్గొన్నారు. రాయదుర్గం రూరల్ సీఐ యుగంధర్, కణేకల్లు ఎస్‌ఐ దుగ్గిరెడ్డి నేతృత్వంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ


రాయదుర్గం: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి


ఉరవకొండ రూరల్: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

రాయదుర్గం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. డి హీరేహాళ్ మండలంలోని పులకూర్తిలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, ఉద్యోగులు, వలంటీర్లతో కలసి ప్రతి ఇంటికీ వెళ్లి ఈ నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిపై వివరించారు. అనంతరం విప్ మాట్లాడారు.. చంద్రబాబు హయాంలో దోచుకో, పంచుకో, తినుకో అనే (డీపీటీ) భావజ్వాలానికి పెద్దపీట వేస్తే.. పార్టీలు, కులమతాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ఇంటింటా సంక్షేమ పథకాలు చేర్చుతూ నేరుగా రూ.2.16 లక్షల కోట్ల నగదును డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదల ఖాతాలకు చేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. పేదలకూ, చంద్రబాబు పెత్తందార్లకూ మధ్య 2024లో ఎన్నికల యుద్ధం జరగబోతోందన్నారు. బాబు చెప్పే మాటలు ఏమాత్రం చెవికెక్కించుకున్నా మన గోతిని మనమే తవ్వుకున్నవాళ్లవుతామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలకు కేరాఫ్‌గా మారితే.. దానికంటే ఓ ఆకు ఎక్కువన్నట్టు కాలవ శ్రీనివాసులు వ్యవహరిస్తున్నాడని విప్ విమర్శించారు. రాయదుర్గం ప్రజల పుణ్యాన మంత్రిగా ఎదిగి వారికే వెన్నుపోటు పొడిచేలా వ్యవహరించిన నీచ బతుకు కాలవదని మండిపడ్డారు. రాజకీయాల్లో సంపద కోసం రాయదుర్గం వచ్చిన కాలవకు ఇవే ఆఖరి ఎన్నికలు కావాలన్నారు. సెల్ఫీ సుందరాంగుడికి ప్రజలే సమాధానం చెపుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, సచివాలయాల కన్వీనర్ తిమ్మారెడ్డి, ఎంపీటీసీ శివలింగప్ప, సర్పంచులు మల్లికార్జున, శ్రీనివాసరెడ్డి, పరమేశ్వర, ఉప సర్పంచ్ లక్ష్మన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్.చంద్రశేఖర్, రాఘవరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పరంధామరెడ్డి, తిప్పేస్వామి, పరమేశ్వర, తిమ్మారెడ్డి, రమేష్‌రెడ్డి, సందీప్‌పాటిల్, తొండా వెంకటేశులు, ఎన్.వన్నూరప్ప, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఉరవకొండ రూరల్: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంక్ చైర్ పర్సన్ లిఖిత అన్నారు. మంగళవారం మండలంలోని ఆమిద్యాల గ్రామంలో 1వ గ్రామ సచివాలయ పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందించారు. గ్రామంలో తాగునీరు, విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతర వారు విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు పరచిన ముఖ్యమంత్రి ఒక్క వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. సీపీఎస్ రద్దు, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులైజ్ చేస్తానని ఇచ్చిన మాటను నెరవేర్చిన ఘనత జగనన్నదే అన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా.. మేనిపెస్టోని కూడా కనపడకుండా సైట్ నుంచి తొలగించారన్నారు. 2024లో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవాలని కర్ణాటక మేనిఫెస్టో, జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టో కాపీ కొట్టి ప్రజలను మరోసారి మోసం చేయడానికి చూస్తున్నాడన్నారు. చంద్రబాబు మాటలకు మోసపోకుండా 2024 ఎన్నికల్లో డిపాజిట్ దక్కకుండా టీడీపీని ఓడించాలన్నారు. వైఎస్సార్‌సీపీ పోటీచేసే 175 అసెంబ్లీ స్థానాలను, 25 ఎంపీ స్థానాలను అత్యధిక మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, వైస్ సర్పంచ్ వెంకటరెడ్డి, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ వెంకటేశులు, ఎంపీటీసీ ఓబయ్య, కమ్మ, బెస్త, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు ఆమిద్యాల తేజోనాథ్, రమణ, గోవిందు, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ సుశీలమ్మ, నాయకులు రాజేష్, ఓబన్న, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

విడపనకల్లు: మండలంలోని హావళిగి సచివాలయం-2 పరిధిలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీపీ కరణం పుష్పావతి, జేసీఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బసన్న, జెడ్పీటీసీ సభ్యుడు హనుమంతు మంగళవారం తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు హాజరుకావాలన్నారు.

కొకుంట్లవాసి ఆత్మహత్య

కౌతాళం(కర్నూలు): ఉరవకొండ మండలం కొకుంట్ల గ్రామానికి చెందిన దాసరి శివప్ప (51) ఉరుకుందలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. వ్యవసాయంలో నష్టాలు రావడంతో అప్పుల పాలయ్యాడు. మానసిక ఒత్తిడిలో ఉన్న అతడు ఇలవేల్పు ఉరుకుంద ఈరన్నస్వామిని దర్శించుకుని వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి సోమవారం ఉరుకుందకు చేరుకున్నాడు. రాత్రి పొద్దుపోయాక విషపు గుళికలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని వద్ద ఉన్న ఆధార్‌కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు విషయం చేరవేశారు. భార్య హనుమక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోని ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ నరేంద్రకుమార్‌రెడ్డి తెలిపారు.

రేషన్‌కార్డులకు దరఖాస్తు చేసుకోండి

కూడేరు: అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారు సమీప సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సీఎస్ డీటీ లక్ష్మీదేవి మంగళవారం సూచించారు. వలంటీర్ ద్వారా సర్వే చేయించి వెంటనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చూస్తామన్నారు.

పౌష్టికాహారం పక్కదారి పట్టిస్తే చర్యలు


రికార్డులు పరిశీలిస్తున్న ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి

కూడేరు: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని పక్కగా అందించాలని.. పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి అంగన్‌వాడీ సిబ్బందికి హెచ్చరించారు. మంగళవారం ఆమె కూడేరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, పౌష్టికాహారం, గుడ్లు సరఫరా, పంపిణీకి సంబంధించి రికార్డులను పరిశీలించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని తప్పకుండా పర్యవేక్షించాలని సీడీపీఓ ధనలక్ష్మి, సూపర్ వైజర్లకు ఆదేశించారు. బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మాతా, శిశు మరణాలు చోటు చేసుకోకుండా గర్భిణులకు ఆరోగ్య సూత్రాలు వివరించాలన్నారు. బాలకార్మికులను గుర్తించి బడుల్లో చేర్పించాలని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రాజెక్ట్ స్థాయిలో అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జూలై 1 నుంచి గర్భిణులు, బాలింతలకు ఇంటి వద్దకే వెళ్లి బియ్యం, కందిబేడలు, కోడిగుడ్లు, పాలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు. కూడేరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

ఆస్తి కోసం వివాహిత నిరసన


తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలుపుతున్న భూలక్ష్మి

కళ్యాణదుర్గం: బంధువుల చేతుల్లో ఉన్న ఆస్తిని భర్తకు ఇప్పించాలని ఓ వివాహిత పిల్లలతో కలిసి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగింది. ఈ సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా.. శెట్టూరు మండలం ఐదుకల్లు గ్రామానికి చెందని దళిత భూ లక్ష్మిని కళ్యాణదుర్గానికి చెందిన అగ్రకుల యువకుడు వినోద్ కొన్నేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. ప్రస్తుతం వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. అయితే భర్త వినోద్‌కు రావాల్సిన ఆస్తి వాటాను ఇవ్వకుండా.. అతడి తరఫు బంధువులు అడ్డుపడుతున్నారని ఆమె వాపోయింది. తన భర్తకు రావాల్సిన ఆస్తి వాటాను ఇప్పించాలంటూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా చిన్నారులతో కలిసి వంట సామాన్లతో నిరసనకు దిగింది. బాధిత మహిళలకు దళిత సంఘాల నాయకులు ఆర్‌కే రాజు, గంగాధర తదితరులు మద్దతుగా నిలిచారు. వివాహితకు న్యాయం చేయాలని అధికారులను కోరారు.

చిరుధాన్యాలపై దృష్టి సారించాలి


మాట్లాడుతున్న ఏడీఏ లక్ష్మానాయక్

రాయదుర్గం రూరల్: ప్రతి రైతూ ఒక ఎకరాలో చిరుధాన్యాలైన రాగి, గోధుమ, జొన్న,కొర్ర తదితర పంటలు సాగు చేయాలని ఏడీఏ లక్ష్మీనాయక్ సూచించారు. మండలంలోని 74ఉడేగోళం గ్రామంలో చిరుధాన్యాల సాగుపై గ్రామసభ నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం ద్వారా జీవన ప్రమాణాలను పెంచడంతోపాటు రోగాలు దరిచేరవన్నారు. అనంతరం గ్రామంలో చిరుధాన్యాల సాగుపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ దురుగమ్మ, వైస్ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఐదు మండలాల ఏఓలు, రైతులు బసవరాజు, డిష్ అప్పాజీ, మహానీందీశ్వరప్ప, మంజునాథ, ఆర్బీకేల సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: చిరు ధాన్యాల సాగు రైతులకు లాభదాయకమని ఏఓ సరిత సూచించారు. మంగళవారం మండలంలోని వేపులపర్తి , చెలిమేపల్లి రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బసవరాజు, ఎంపీటీసీ బూషప్ప, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో పారదర్శక పాలన


ఆమిద్యాలలో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ


ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన సచివాలయ వ్యవస్థతో పారదర్శక పాలన సాగుతోందని నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గిరిజమ్మ అన్నారు. మండలంలోని ఆమిద్యాల గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని మంగళవారం ఏడీసీసీ బ్యాంక్ చైర్‌పర్సన్ లిఖితతో కలసి వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సచివాలయాల ఏర్పాటుతో రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తేజోనాథ్, ఏడీసీసీ బ్యాంక్ మాజీ చైర్మన్ పామిడి వీరా, సర్పంచ్ శ్రీరాములు, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ ఓబయ్య, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ వెంకటేశులు, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ పార్వతమ్మ, మార్కెట్ యార్డ్ చైర్‌పర్సన్ సుశీలమ్మ, బెస్త, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్లు రమణ, గోవిందు, నాయకులు రాజేష్, బూపాల్‌రెడ్డి, కర్రెన్న, ఓబన్న, మల్లప్ప, నాగరాజు, రాజన్న, గోపాల్, ఎంపీడీఓ చంద్రమౌళి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

పేదల సొంతింటికల నెరవేర్చడమే లక్ష్యం

ఉరవకొండ రూరల్: పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఉరవకొండ మండలంలోని ఆమిద్యాల గ్రామంలో 2, 3వ జగనన్న కాలనీల్లో మూలగిరిపల్లి గ్రామానికి చెందిన 130 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను స్థానిక పెన్న హోబిలం ఆలయ ప్రాంగణంలో పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేదల సంక్షేమం సాధ్యమన్నారు. వచ్చే ఏడాది జనవరిలోగా నిర్మాణాలు పూర్తిచేసి పేదల సొంతింటి కలను నెరవేరుస్తామన్నారు. అనంతరం స్థానిక మారుతీనగర్‌లో రూ.4 లక్షల మండల పరిషత్ నిధులతో చేపట్టబోయే సిస్టం ట్యాంకు, పైపులైను నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీరాములు, వైస్ సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ ఓబయ్య, తహసీల్దార్ షాబుద్దీన్, నాయకులు రాజేష్, ఓబన్న, సర్పంచ్‌లు సిద్దార్థ, వంశీ, నాగరాజు, వీఆర్ఓలు, ప్రజలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు పనిముట్ల పంపిణీ

రాయదుర్గం రూరల్: మండలంలోని టి.వీరాపురం గ్రామంలో బుధవారం రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయనున్నట్లు మైక్రో వాటర్‌షెడ్ ఏపీఓ శ్రీవిద్య తెలిపారు. ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న పనిముట్లను లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పంపిణీ చేస్తారని మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు.

అక్రమ ప్రాజెక్టుల నిర్మాణం ఆపాలి

కుందుర్పి: కళ్యాణదుర్గం నియోజకవర్గానికి పైభాగాన కర్ణాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అక్రమ ప్రాజెక్టులను ఆపాలని ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలో వివిధ గ్రామాల్లో జీపుజాతా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగరాజు, గోపాల్, బెస్తరపల్లి గోపాల్, రఘువీరా, శ్యామ్యూల్ పాల్గొన్నారు.

రుణాల రికవరీపై దృష్టి పెట్టండి

కళ్యాణదుర్గం రూరల్: వైఎస్సార్ క్రాంతి పథకం-డీఆర్‌డీఏ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు అందించిన రుణాల రికవరీపై సిబ్బంది దృష్టి పెట్టాలని వైకేపీ అధికారులు సూచించారు. స్థానిక డీఆర్‌డీఏ కార్యాలయంలో మంగళవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సమావేశానికి లైవ్‌లీహుడ్ ప్రాజెక్ట్ మేనేజర్ రాధారాణి, ఎల్‌డీఎం సత్యరాజు, డీపీఎం రవీంద్రబాబు హాజరై మాట్లాడారు. మహిళా సంఘాలకు అందజేసిన బ్యాంకు లింకేజీ, వ్యక్తిగత రుణాలు, వైఎస్సార్ సున్నావడ్డీ తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఏపీఎంలు, సీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కూడేరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వార్డెన్ గురుప్రసాద్ మంగళవారం తెలిపారు. 3-10వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

రాయదుర్గం రూరల్: బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు హేమలత, రాధమ్మ, సరస్వతి సూచించారు. మండలంలోని టి.వీరాపురం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం బాల్యవివాహాల నియంత్రణ కోసం కమిటీలను ఏర్పాటు చేశారు. సచివాలయ సిబ్బంది, కిశోర బాలికలు పాల్గొన్నారు.

ట్రాక్టర్, బైకు ఢీ.. ఇద్దరికి గాయాలు

కళ్యాణదుర్గం: శెట్టూరు మండలంలోని మల్లేటిపురం సమీపంలో మంగళవారం ట్రాక్టర్, బైకు ఢీకొన్నాయి. ఘటనలో కుందుర్పి మండలం అల్లాపురానికి చెందిన దంపతులు బోయ చిత్తయ్య, లలితమ్మ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు హుటాహుటిన కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. శెట్టూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తికి గాయాలు

కళ్యాణదుర్గం: మండలంలోని శీబావి గ్రామానికి చెందిన బోయ వన్నూరుస్వామి విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు... కరెంటు స్తంభం నుంచి ఇంట్లోకి ఉన్న సర్వీసు వైరు షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు వస్తుండటంతో ఫీజు తొలగించాడు. విద్యుత్ సరఫరా ఆగిపోయిందని వైరును తాకగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. ఎదపైన, రెండు కాళ్ల వేళ్ల మధ్యలో సర్వీసు వైరు పడి ఆ భాగం కాలింది. కుటుంబ సభ్యులు అతడిని పట్టణంలోని ప్రభుత్వాస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

బంగారు ఆభరణాలను పోగొట్టుకున్న మహిళ

కణేకల్లు: కళ్యాణదుర్గం మండలం బోరంపల్లికి చెందిన రోజా మంగళవారం రాత్రి బంగారు ఆభరణాలను పోగొట్టుకుంది. భర్త ఉదయ్‌కుమార్, పిల్లలతో కలసి బైక్‌లో కణేకల్లులో జరిగే దేవర కోసం బంధువుల ఇంటికి వస్తుండగా ఆమె హ్యాండ్ బ్యాగ్ మార్గమధ్యంలో పడిపోయింది. బ్యాగ్‌లో మూడు తులాల బంగారు నెక్లెస్, చెవి కమ్మలు, ఉంగరం ఉన్నట్లు బాధితురాలు తెలిపింది. ఈ మేరకు కణేకల్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎవరికైనా హ్యాండ్ బ్యాగ్ దొరికితే 7799366067కు ఫోన్ చేసి అందజేయాలన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలి

గుమ్మఘట్ట: రెవెన్యూ సమస్యలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని తహసీల్దార్ బ్రహ్మయ్య సూచించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం వీఆర్వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిప్యూటీ తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఆర్ఐ చంద్ర, వీఆర్వోలు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా విద్యా బోధన


రాయదుర్గంటౌన్: విద్యా కానుక కిట్లను అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శిల్ప


ఉరవకొండ: రాకెట్ల జెడ్పీ పాఠశాలలో కిట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అశోక్


కంబదూరు: విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేస్తున్న దృశ్యం

రాయదుర్గంటౌన్: కార్పొరేట్‌కు దీటుగా విద్యా వ్యవస్థను బలోపేతం చేసి నిరుపేద కుటుంబాల పిల్లలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండగా నిలిచారని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప అన్నారు. మంగళవారం పట్టణంలోని కల్లేమఠం మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు ఆమె జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి, హెచ్‌ఎం రవిబాబు, కో ఆప్షన్ సభ్యుడు నజీర్, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జ్‌లు పొరాళ్ల శివకుమార్, నిజాముద్దీన్, రామాంజనేయులు, పాఠశాల వైస్ చైర్మన్ సోమరవి తదితరులు పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: మండలంలోని శ్రీధరఘట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ పద్మ, వైఎస్సార్‌సీపీ నేత చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ యోగేశ్వరరెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉరవకొండ: మండల పరిధిలోని రాకెట్ల జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ కిసాన్ రాష్ట్ర కార్యదర్శి అశోక్, హెచ్‌ఎం బాబు, నాయకుడు దెయ్యాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు జెడ్పీ పాఠశాలలో ఎంపీపీ కరణం పుష్పావతి జగనన్న విద్యా కానుక కిట్లును పంపిణీ చేశారు అలాగే పాల్తూరు, హావళిగి, హంచనహాల్ తదితర గ్రామాలో సర్పంచులు బీవ్లారాణి, గీతమ్మ, పార్వతి, వైస్ ఎంపీపీ రాకెట్ల పుష్పావతి జగనన్న కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దాసరి వెంకటేశులు, కేశన్న, భీంరావు పాల్గొన్నారు.

కూడేరు: మండలంలోని ఇప్పేరు ప్రాథమికోన్నత పాఠశాలలో జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యుడు రమేష్, సర్పంచ్ ఓబులేసు, పీసీ కమిటీ చైర్మన్ తిప్పేస్వామి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మండలంలోని ఆవులెన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ రామ్‌మోహన్, సహకార సంఘ డైరెక్టర్ నారాయణస్వామి జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. అలాగే ఎర్రగుడి, రమనేపల్లి, బూదివర్తి, శ్రీరంగాపురం, గుండ్లపలిలో జగనన్న విద్యాకానుకల కిట్లు పంపిణీ చేశారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. పేరెంట్స్ కమిటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్యామాలాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శెట్టూరు: మండలంలోని యాటకల్లు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామభీమప్ప, సర్పంచ్ ఈరన్న, పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుబ్రమణ్యం, సభ్యులు పాల్గొన్నారు.

కుందుర్పి: మండలంలోని ఎర్రగుంట, తెనగల్లు, తూముకుంట ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు జనగన్న విద్యా కానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ సభ్యుడు లింగప్ప, సర్పంచులు విశాలాక్షి, వరలక్ష్మి, తూముకుంట ఎంపీటీసీ సభ్యుడు బసవరాజు, నాయకులు అంజి, తిమ్మరాజు, తూముకుంట తిప్పేస్వామి, గంగాధర తదితరులు పాల్గొన్నారు

కంబదూరు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. రాష్ట్ర జానపద, సృజనాత్మక అకాడమీ డైరెక్టర్ బాబు రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు గుద్దెళ్ల నాగరాజు, బీసీ, రైతు విభాగాల జిల్లా ప్రధాన కార్యదర్శులు గోవింద్, నీలి శంకరప్ప, సచివాలయ కన్వీనర్ సాకే గంగాధర్ పాల్గొన్నారు. అలాగే ములకనూరు ఉన్నత పాఠశాలలో ఎంపీపీ తిమ్మరాజమ్మ, కదిరిదేవరపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు హనుమంతరాయుడు విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను అందజేశారు.

ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలి

వజ్రకరూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల్లో పురోగతి సాధించాలని హౌసింగ్ డీఈ హనుమప్ప, ఎంపీడీఓ విజయలలిత ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇళ్ల నిర్మాణాలు, వాటి పురోగతి తదితర వాటిపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతమయ్యేలా లబ్ధిదారులను చైతన్యం చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ చెన్నారెడ్డి, పీఆర్ ఇంజినీర్ మణిభూషణ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.